RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 శుక్రవారం 26 జులై 2024

Digital Edition

## ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి కేసీఆర్

మన సాక్షి గొంతుక డెస్క్.

మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అసెంబ్లీకి వచ్చారు. గురువారం ఉదయం అసెంబ్లీకి వచ్చిన ఆయనకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా తొలిసారి అసెంబ్లీకి కేసీఆర్ హాజరయ్యారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గత ఎన్నికల్లో ఓటిమిని చవిచూసింది. అనూహ్యంగా కాంగ్రెస్ గెలుపొందడం, రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించడం త్వరత్వరగా జరిగిపోయాయి.



## కెసిఆర్ కు భట్టి కౌంటర్

మన సాక్షి గొంతుక డెస్క్:

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్పై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రియాక్షన్పై భట్టి కౌంటర్ ఇచ్చారు. 'కేసీఆర్ నిన్న ఎందుకు సభకు రాలేదు..?. ఇంతే హడావుడిగా వెళ్లి కేంద్ర బడ్జెట్పై ఎందుకు మాట్లాడలేదు..?. కేంద్ర ప్రభుత్వం చెబితే హడావుడిగా వచ్చారు. వారు చెబితేనే వెళ్లి హడావుడిగా మా మీద మాట్లాడారు. వారు మాకేంటి సమయం ఇచ్చేది..?. ప్రజలే వారికి విశ్రాంతి తీసుకోమని సమయం ఇచ్చారు. పక్క రాష్ట్రానికి నిధులు ఇస్తున్నారు. ఈ రాష్ట్రానికి మేలు చేయడానికి తెచ్చిందే రాష్ట్ర విభజన చట్టం' అని కేసీఆర్పై భట్టి ప్రశ్నల వర్షం కురిపించారు.



## 'శాంతిభద్రతలపై శ్వేతపత్రం' విడుదల

మన సాక్షి గొంతుక డెస్క్

శాంతిభద్రతల విషయంలో ఏపీని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజకీయ ప్రేరేపిత కేసులపై సమీక్షిస్తామని, అక్రమ కేసులు పెట్టిన అధికారులను శిక్షించేందుకు సిద్ధమని ప్రకటించారు. శాసనసభలో 'శాంతిభద్రతలపై శ్వేతపత్రం' విడుదల సందర్భంగా సీఎం మాట్లాడారు. లా అండ్ ఆర్డర్పై మరింత లోతుగా చర్చించాలని, మరో సెషన్ నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరగా.. సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఎన్డీయే సభ్యులు ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే పరిస్థితి తీసుకురావొద్దని సీఎం సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా శిక్షిస్తామన్నారు. అధికారులు చట్టాన్ని గౌరవించినప్పుడే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయన్నారు.



# ఉప ముఖ్యమంత్రి భట్టి వరాల బడ్జెట్

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్



డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రూ.2,91,159 కోట్లతో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లు కాగా.. మూలధన వ్యయం రూ.33,487 కోట్లుగా ప్రతిపాదించారు. ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులు తీసుకోవాలని ప్రతిపాదించారు. సంక్షేమం, అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించారు.

ఇక భట్టి తన బడ్జెట్ ప్రసంగంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా అభివృద్ధిని ఆపలేదన్నారు. డిసెంబర్ నుంచి పథకాల కోసం రూ.34,579 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు, పెన్షన్లు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు.. గతంలో పేపర్ లీకులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రాని పరిస్థితి ఏర్పడిందని అంటూ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికే 31,768 ఉద్యోగ నియామక పత్రాలు అందించామని చెప్పారు. త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు, ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచాం' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.రుణమాఫీకి రూ .31 వేల కోట్లు ఇక రుణమాఫీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై భట్టి మండిపడ్డారు. రుణమాఫీకి రూ.31వేల కోట్లు సమీకరిస్తున్నామని, త్వరలో పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని, అంటూ ఇప్పటికే లక్ష వరకు రుణం ఉన్న 11.34 లక్షల రైతులకు రుణమాఫీ చేశామని ప్రకటించారు. రూ.2లక్షల వరకు రుణం ఉన్న రైతులకు త్వరలో రుణమాఫీ అవుతుందన్నారు. రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలన్నది తమ సంకల్పమన్నారు. త్వరలో భూమిలేని రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు అందిస్తామన్నారు.సన్నాలకు రూ 500 బోనస్ %ొ%రైతులు పండించే వరి సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తాం. ప్రధాని ఫసల్ బీమా యోజనలో చేరబోతున్నాం. మొత్తం వ్యవసాయ రంగానికి రూ.72,659 కోట్లు ఖర్చు చేస్తున్నాం' అని భట్టి చెప్పారు. ఇక ప్రజావాణి సక్రమ నిర్వహణకు ఒక ప్రత్యేక ఐఏఎస్ అధికారిని కూడా నియమించామని తెలిపారు.ధరణికి మరమ్మతులు%ొ%గత ప్రభుత్వం కుట్రపూరితంగా 'ధరణి'ని చేసిందని విమర్శించారు భట్టి. లోపభూయిష్టమైన ధరణి వల్ల చాలా మందికి రైతుబంధు, రైతుబీమాలను కూడా చాలామంది రైతులుఅందుకోలేకపోయారన్నారు.. ధరణి పోర్టల్ వల్ల వచ్చే సమస్యల పరిష్కారానికి ఒక కమిటీని వేసామన్నారు. కమిటీ అధ్యయనం పూర్తయ్యాక సరైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.నకిలీలకు ఆడ్డుకట్ట%ొ%ఇక వ్యవసాయానికి తీరని నష్టం కలిగిస్తున్న నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.. ఎప్పటికప్పుడు విత్తనాల షాపుల్లో తనిఖీలు చేస్తున్నామన్నారు.. అలాగే అక్రమాలు జరిపే వారిపై పీడీ యాక్ట్ ను కూడా ప్రయోగిస్తున్నామన్నారు..ఉచితంతో రూ.2,351 కోట్లు ఆదా%ొ%ఇక మహాలక్ష్మీ ఉచిత బస్సు పథకంపై మాట్లాడుతూ%ొ% 68.60 కోట్ల ప్రయాణాలను తెలంగాణ మహిళలు ఉపయోగించుకున్నారు. దీని ద్వారా తెలంగాణ మహిళలకు రూ.2,351 కోట్లు ఆదా అయ్యిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల తెలంగాణ ఆర్టీసీకి ఎంతో మేలు జరుగుతున్నదని భట్టి చెప్పారు.. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 'మహాలక్ష్మీ' పథకం కింద ఫ్రీ బస్సు జర్నీస్కీమ్ ఇంప్లిమెంట్ చేసి కొనసాగిస్తున్న విషయం తెలిసిందే.మహిళలకు మరో పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు భట్టి. 63లక్షల మంది మహిళలను విజయవంతమైన వ్యాపార, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో భాగంగా 'ఇందిరా మహిళా శక్తి పథకం' రూపకల్పన చేసినట్లు చెప్పారు. స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం అనే మార్గాల ద్వారా రూ.లక్ష కోట్ల ఆర్థిక సాయాన్ని అందిస్తామని వెల్లడించారు.

# ఏ ఒక్క వర్గానికి మేలు చేసేలా లేదు

మన సాక్షి గొంతుక డెస్క్:

తెలంగాణ బడ్జెట్.. ప్రజల ఆశలపై నీళ్లుజల్లేలా ఉందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్రావు మండిపడ్డారు. గురువారం మధ్యాహ్నం బడ్జెట్ ప్రసంగం ముగిసిన తర్వాత అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.



మా పాలనలో ఎన్నో పథకాలు పెడితే.. వాటన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కించిందని కేసీఆర్ మండిపడ్డారు. రైతులకు, మత్స్యకారులకు.. ఇలా వర్గానికి మేలు చేసేలా లేదు. ఐటీ, పారిశ్రామిక విధానాలు లేవు. తెలంగాణ బడ్జెట్ ఒట్టి గ్యాస్.. ట్రాష్. బడ్జెట్లోఆర్థిక మంత్రి మాట్లాడారే తప్ప.. కొత్తగా ఏమీ చెప్పలేదు. ఏదో కథ చెప్పినట్లు.. రాజకీయ ప్రసంగంలా ఉందే తప్పా.. ఏ ఒక్క వర్గానికి మేలు చేసేలా లేదన్నారు.ప్రభుత్వం ఏర్పాడ్డాక వీళ్లకు ఆరు మాసాల సమయం ఇద్దామని అనుకున్నామని, కానీ బడ్జెట్ చూశాక ఒక పాలసీ లేకుండా ఉందని అన్నారు. రైతు భరోసా ప్రస్తావనే లేదు.. ఇది పూర్తిగా రైతు శత్రుత్వ ప్రభుత్వమని విమర్శించారు.

## భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు..

### ఈ సంవత్సరమే ప్రారంభిస్తాం : ఆర్థిక మంత్రి భట్టి

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో చాలా మందికి సొంత భూములు లేవని, దాంతో వాళ్లు రైతు కూలీలుగా జీవనం గడుపుతున్నారని ఆర్థిక మంత్రి చెప్పారు. వారి జీవితాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అందుకే భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సాయాన్ని ఈ సంవత్సరమే ప్రారంభిస్తామని చెప్పారు.



## కంగనా రనౌత్‌కు హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు నోటీస్‌లు జారీ




మన సాక్షి గొంతుక డెస్క్

బాలీవుడ్ నటి.. మండి లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌కు హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు నోటీస్‌లు జారీ చేసింది. ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు తాను దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను నిర్దేశిత ప్రమాణాల మేరకు పూర్తి చేసినప్పటికి అన్యాయంగా తిరస్కరించారంటూ కిన్నౌరావాసి లాయక్ రామ్‌నేగి దాఖలు చేసిన పిటిషలో వివరణ ఇవ్వాలని కంగనాకు నోటీస్‌లు జారీ అయ్యాయి. ఆగస్టు 21లోగా స్పందనను తెలియజేయాలని కంగనను కోర్టు ఆదేశించింది.మండిలో కాంగ్రెస్ అభ్యర్థి విక్రమాధిత్య సింగ్‌పై బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన కంగనా రనౌత్ 74,755 ఓట్లతో గెలుపొందారు. అదే ఎన్నికల్లో పోటీ చేయడానికి తాను దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను తప్పుడు కారణాలతో తిరస్కరించారని పేర్కొంటూ స్వతంత్ర అభ్యర్థి లాయక్ రామ్ నేగి తాజాగా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కంగనా రనౌత్ ఎన్నికను పక్కన పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆటవీ విభాగంలో పనిచేసిన తాను.. ముందస్తుగానే ఉద్యోగవిరమణ చేసినట్లు నేగి తన పిటిషన్‌లో తెలిపారు. నామినేషన్ పత్రాలతో పాటే డిపార్ట్మెంట్ నుంచి పొందిన 'నో డ్యూ సర్టిఫికెట్‌ను జత చేసినట్లు వెల్లడించారు.

# విద్యార్థులకు కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి..........
వనపర్తి :ప్రజా గొంతుక





కొత్త చట్టాలపై ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సాధికారిక కేంద్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని ఇటీవల కేంద్ర ప్రభుత్వం మూడు కొత్త చట్టాలను తీసుకువచ్చిందని వివరించారు న్యాయ నిపుణులు, మేధావులు, విద్యావంతులు, యువత, విద్యార్థులకు కొత్త చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారని ముఖ్యంగా విద్యార్థులు కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు బాలికలపై జరుగుతున్న అగత్యాలకు సంబంధించి ఫోక్స్ యాక్ట్ 2012 మరియు పోషో యాక్ట్ 2013 చట్టాల గురించి విద్యార్థులకు పూర్తి అవగాహన కలిగించారు అపరిచిత వ్యక్తులతో మాట్లాడడం కాని ఫోన్లో చాటింగ్ చేయడం లాంటివి చేయవద్దని అన్నారు అలాగే సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు సైబర్ నేరాలు జరిగితే సంబంధించిన హెల్ప్ లైన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హెల్ప్ లైన్ నెంబర్లు 1930, 1098 , 18110014568 ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం బృందం భాస్కర్ శ్రీవాణి సలోమి సుమ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు అంతకుముందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీర్లగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వైష్ణవి ఆధ్వర్యంలో వసతి గృహంలో విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించి, మందులు పంపిణీ చేశారుసీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వసతి గృహంలోని ఆవరణ చుట్టూ పరిసర ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారి జీవిత ను ఆదేశించారు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా , మరియు డెంగు మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు సహజంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభల్లే అవకాశం ఉన్నందువలన విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు వసతి గృహంలోని వంటగది పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వసతి గృహ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని వాటిని ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వైష్ణవి, వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీమతి జీవిత మెడికల్ సిబ్బంది, వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు.
## అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్.





మన సాక్షి గొంతుక న్యూస్/సుల్తానాబాద్

మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలే లక్ష్యంగా బడ్జెట్ .



### కంగ్టి, జూలై 25, మన సాక్షి గొంతుక:-

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల రాష్ట్ర బడ్జెట్‌లో రైతు,విద్యా, సంక్షేమ రంగాలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేశారని గురువారం ఒక ప్రకటనలో కంగ్టి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై. మల్లారెడ్డి, నాయకుడు రాహుల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్ పేద ప్రజలకు సంతృప్తినిచ్చిందని. రాష్ట్ర బడ్జెట్ పేదల బడ్జెట్," కేంద్ర బడ్జెట్ ధనికుల బడ్జెట్" అని అన్నారు. పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అన్ని వర్గాల సంతృప్తి పరిచిన రాష్ట్ర బడ్జెట్ బడ్జెట్లో అన్ని రంగాలకు సంబంధించినటువంటి సమస్యలను అంశాలను పరిగణలో తీసుకొని రూపొందించిన భారీ బడ్జెట్ ను ప్రజలందరూ కూడా ఆనందంగా స్వాగతం పలుకుతున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో రైతులు రుణమాఫీతో చాలా సంతోషంగా ఉన్నారని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసినటువంటి ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై క్షపూరితంగా వ్యవహరిస్తూ రాష్ట్రానికి రావాల్సిన బడ్జెట్ను ఇవ్వకుండా తీవ్రమైన నష్టాన్ని కలిగించిందని నిజంగా బిజెపి పార్టీకి తెలంగాణ రాష్ట్రంపై చిత్తశుద్ధి ఉండి ప్రేమ ఉంటే కచ్చితంగా తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. నిజంగా బిజెపి పార్టీ లో గెలిచిన ఎంపీలు ఈరోజు తలదించుకోవాల్సిన సమయం వచ్చింది. తెలంగాణ ప్రజలపై ప్రేమ నమ్మకం ఉంటే కచ్చితంగా వాళ్ళు బిజెపి పార్టీ సభ్యత్వానికి వాళు ్ళ ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ...!

### కంగ్టి, జూలై 25, మన సాక్షి గోంతుక:-

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని గాజుల్పాడ్ క్లస్టర్ రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ లో భాగంగా దామర్గిద్ధ గ్రామంలో గురువారం రైతు భీమా దరఖాస్తులను ఏఈవో హన్మండ్లు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు ఈ భీమా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, భీమా ద్వారా ధైర్యంగా ఉండాలి అని తెలియచేశారు. ఆగష్టు 5లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు శ్రీపతి,సుభాష్,హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చెయ్యి



వికలాంగులను దివ్యాంగులు అనే పేరు మార్చి చేతులు దులుపుకున్న మోడీ ప్రభుత్వంలి
కాంగ్రెస్ యువజన నాయకుడు మంగీలాల్ చౌహాన్
మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

దేశవ్యాప్తంగా

సుమారు 5 కోట్ల మంది దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం 2024–25 ఆర్థిక సంవత్సరనికి ప్రవేశ పెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమ%శీ% కోసం బడ్జెట్ లో నిధులు పెంచకుండా అన్యాయం చేసింది. బడ్జెట్ లో ప్రశాతం నిధులు కేటాయించాల్సి ఉంటే 0.025 శాతం మాత్రమే ఉన్నవి. యాకెస్సిబుల్ ఇండియా వంటి ముఖ్యమైన కార్యక్రమంకు కూడా నిధులు కేటాయింపులు లేవు. నేషనల్ ట్రస్ట్, రెహబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు నేషనల్ ఆ ఇన్స్టిట్యూట్లు వంటి స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలకు నిధుల కోత విధించారు. నేషనల్ ట్రస్ట్ ద్వారా అమలావుతున్న అనేక పథకాలు మధ్యలో అగిపోయే అవకాశం పై ఉంది. ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ స్కీమ్కోసం నిధులు కేటాయించక పోవడం పెన్షన్నె ఆధారపడిన వారికి – నిరాశనే మిగిలింది. 2011నుండి పెన్షన్ బాటో కేంద్ర ప్రభుత్వం రూపాయలు మాత్రమే. దీన్ని పెంచకుండా మోసం చేసింది. 2011 జనాభా లెక్కలలో గుర్తించిన వికలాంగులలో 3.8 శాతం మంది వికలాంగులకు మాత్రమే పెన్షన్ వస్తుంది. వికలాంగులకు అందరికి వర్తింప చేయడనికి కేంద్రం నిరకరించింది. వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని కోర్టు తీర్పులు ఉన్న బడ్జెట్ లో కేటాయింపులు లేవు. మానసిక వికలాంగుల సంరక్షణ కోసం మరిన్ని నిధులు పెంచాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాం బడ్జెట్ ప్రసంగంలో వికలాంగుల గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. సమాజంలో అత్యంత వెనకబడిన వికలాంగుల గుదించి ఎందుకు ప్రస్తావన లేదు. బడ్జెట్ కేటాయివులు చూస్తే కేంద్ర ప్రభుత్వనికి వికలాంగుల పట్ల ఉన్న ప్రేమ ఎలాంటిదో అర్థం అవుతుంది. గతంలో ఉన్న వికలాంగులు అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చి మోడీ ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా చేతులు దులుపుకోవడం బాధాకరమని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సవరణలు చేసి వికలాంగుల సంక్షేమ%% కోసం 5శాతం కేటాయించానీ మండల కాంగ్రెస్ యువజన నాయకుడు మంగీలాల్ చౌహాన్ తెలియజేసారు

# యువత మత్తు పదార్థాలు సేవించి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దు

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(జూలై 25):

గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించి యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ విద్యార్థులకు సూచించారు.గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై జనగామ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో జనగామలోని క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ముఖ్య అతిధిగా హాజరయి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని,ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని అన్నారు.కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాలు సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని,కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని తెలిపారు.ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎలాంటి వేదనకు గురౌవుతున్నారో ఆలోచించాలని అన్నారు.మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని,అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారికి అవగాహన కల్పించాలని కోరారు.ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తోందని ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.ఎక్కడ్కెనా మత్తు పదార్థాలు సేవిస్తున్న, రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై పట్టుకోవడమే ఈ విభాగం ప్రత్యేకతని అన్నారు.ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన,సేవించిన ఫోన్ నెంబర్ 8712584473 కు సమాచారం అందించడం ద్వారా వారిపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని,పెద్దఎత్తున గంజాయి సమాచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని,సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడంతో పాటు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో వెస్ట్ జోన్ డిసిపి రాజ మహేంద్రనాయక్ ,జనగామ ఎసిపి పార్ధసారధి,ఘన్ పూర్ ఏసీపీ భీమ్ శర్మ,నార్కోటిక్ విభాగం ఏసీపీ సైదులు,క్రీస్తుజ్యోతి ఇంజరింగ్ కళాశాల డైరెక్టర్ రెవరెండ్ విజయ పాల్ రెడ్డి,డా.సిద్దారెడ్డి,ఇన్స్ స్పెక్టర్లు రఘుపతి రెడ్డి,మహేందర్ రెడ్డి, సాయిరమణ తో పాటు జనగామ డివిజన్ ఎస్.ఐ లు,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

## సీనియర్ న్యాయవాది కోలకాని భూమయ్య



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/గంగాధర:**

గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,స్థానిక చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి సీనియర్ న్యాయవాది కోలకాని భూమయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రతి ఎన్నికల ముందు గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నారు.తర్వాత పట్టించుకున్న పాపాన లేరు.ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలోనే పెద్ద మండలం గంగాధర.మండల కేంద్రమైన గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసినచో బోయినపల్లి,కొడిమ్యాల,రామడుగు,పేగడపల్లి,మల్యాల తదితర మండలాల పేద విద్యార్థులకు డిగ్రీ విద్య అందుబాటు ఉంటుంది.ఈ మండలాల విద్యార్థిని,విద్యార్థులు ఇంటర్ మిడియట్ ద్వితీయ సంవత్సరం తర్వాత డిగ్రీ చదువలంటే జిల్లా కేంద్రాలు కరీంనగర్,సిరిసిల్ల,జగిత్యాల వెళ్లాలి.దానివల్ల నిరుపేద విద్యార్థిని,విద్యార్థులు డిగ్రీ విద్యకు దూరం అవుతున్నారు.ఇప్పటికైన సంబంధిత విద్యాశాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోని గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని న్యాయవాది కోలకాని భూమయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# వాణిజ్య అవసరాలకు గృహ సిలిండర్లు

## తనిఖీల్లో 26 సిలిండర్లు సీజ్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

గృహ అవసరం కొరకు ఉపయోగించే సిలెండర్లను జనగామ పట్టణములోని వివిధ హెటల్ లలో వినియోగిస్తున్న విషయాన్ని తెలుసుకొని జిల్లా పౌరసరఫరాల అధికారి యం.రోజా రాణి ఆధ్వర్యంలో అట్టి సిలెండర్ లను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు డి.టి ఇ.శ్రీనివాసు,జి.దేవా తనిఖీ చేసి 26 సిలిండర్లు పట్టుకొని జనగామ లోని శ్రీ వీరభద్ర గ్యాస్ ఏజెన్సీ వారికి తగు భద్రత నిమిత్తం తదుపరి ఉత్తర్వులు అందేవరకు భద్రపరించేందుకు తరలించారు.గృహ అవసరాల కోసం ఉపయోగించే సిలెండర్ల ను,హెూటల్,బిర్యానీ హబ్ బిర్యానీ పాయింట్లు లాంటి వ్యాపార అవసరాలకి ఉపయోగించరాదని,అలా ఉపయోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారిణి హెచ్చరించారు.

## వికలాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి భూరాడి బాలకృష్ణ రాయుడు

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా



ఉప్పల్ పత్రిక విలేకరి గారికిమరియు మీడియా ప్రతినిధి గారికి నమస్కారం వికలాంగుల పెన్షన్ రూ.6000 వెలు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలకు రూ.4000 వెలు పెన్షన్ పెంచిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎం అర్ పి ఎస్ వి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌ శ్రీ మందకృష్ణ మాదిగ గారు ఈ నెల 95వ తేదిన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మహాధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ సర్కిల్ నుండి బారి ఎత్తున వికలాంగుల వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాధర్నా విజయవంతం చేయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ ఉప్పల్ సర్కిల్ ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వికలాంగుల పెన్షన్ రూ.6000 వృద్దులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ రూ.4000 పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్న పెంచిన పెన్షన్ ఇంకా అమలించేయకపోవడం బాధాకరం.కావున ఇప్పటికైనా స్పందించి వెంటనే పెంచిన పెన్షన్ అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి ఎచ్ పి ఎస్) డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షురాలు ఎరుపలి.మంగమ్మ మల్కాజిగిరి మండల అధ్యక్షురాలు బందరు.లక్ష్మీ సెంట్రల్ బోర్డు డైవలప్మెంట్ పర్ డిసబులిటీ సొసైటీ అధ్యక్షులు అర్.కృష్ణ నాయక్ వి ఎచ్ పి ఎస్ సీనియర్ నాయకులు అమర్ శ్రీధర్. పాండు. రమేష్ గణకోకుల నగలింగం తదితరులు పాల్గొన్నారు

## సాయి కృష్ణ కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి హైకోర్టు అడ్వకేట్ రాజశేఖర్ యాదవ్

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా**

రామంతపూర్ డివిజన్ సాయి కృష్ణ కాలనీలో సమస్యలు వెంటనే పరిష్కరించాలి కోరుతూ ఉప్పల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఉప్పల్ సర్కిల్లో మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు ఈ కార్యక్రమానికి హైకోర్టు అడ్వకేట్ రాజశేఖర్ యాదవ్ ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మరియు జలమండలి జిఎం అధికారులు ప్రజావాణిలో పాల్గొన్నారు రామంతపూర్ డివిజన్ సాయి కృష్ణ కాలనీ సమస్యల పైన రాజశేఖర్ అడ్వకేట్ మాట్లాడుతూ ముఖ్యమైన సమస్య అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య అదే విధంగా సిసి రోడ్డు సమస్య వాటర్ బిల్లు సమస్యఅదేవిధంగా రామంతపూర్ డివిజన్లో కొన్ని కాలనీలు సమ్మేరియా కింద ఉండడం వల్ల వాటర్ బిల్లు ఎక్కువ రావడం ప్రాపర్టీ టాక్స్ ఎక్కువ రావడం జరుగుతుంది. మరి వెంటనే జలమండలి అధికారులు కానీ మున్సిపల్ అధికారులు గాని వెంటనే స్పందించి సాయి కృష్ణ కాలనీ ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది



(సాయి కృష్ణ కాలనీ లీగల్ అడ్వకేట్ రాజశేఖర్ యాదవ్)

## తెలంగాణ బర్జెట్ లొ రంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి

ఆశించిన విధంగా బడ్జెట్ లేదు బొక్క నర్సింహా రెడ్డి

మన సాక్షి గొంతుక /జులై 25/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం చేసింది అని దానికి నిరసనగా బీజేపీ రంగారెడ్డి జిల్లా శాఖ నుండి శంషాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి గారి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు..బొక్క నర్సింహా రెడ్డి,మాట్లాడుతు తెలంగాణా రాష్ట్రనికి అత్యధిక నిధులు సమాకూర్చిన రంగారెడ్డి జిల్లాకు గుండు సున్నా చూయించడని అన్నారు.ఈ బడ్జెట్ పూర్తిగా బడుగు బలహీన వర్గాలకు, రైతులకు వ్యతిరేకంగా ఉండని అన్నారు,రాష్ట్రానికి అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే రంగారెడ్డి జిల్లాని పట్టించుకోని రేవంత్ సర్కార్. తన సొంత నియోజకవర్గానికి సుమారుగా 4000 కోట్లు కుమ్మరించి పక్కనే ఉన్న రంగారెడ్డి జిల్లాని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ని ఊసెత్తని బడ్జెట్.,కూరగాయల జోన్ గురించి, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన రాచ కాలువ(ఫిరంగి నాలా) కోసం నిధులే లెవ్వు . ఫార్మా సిటీని ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ చేస్తామని నిధులు కేటాయించని ప్రభుత్వం. ఈరోజు మునిసిపాలిటీలలో డ్రైనేజీ, రోడ్ల వ్యవస్థ అధ్వాన్నంగా మారింది.రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు జల్లింది ప్రజల కనీస వసతుల గురించి ఊసెత్తని ప్రభుత్వం.ఈ బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీ ల ఉండని అన్నారు..ఈ బడ్జెట్ లో యువకులను పూర్తిగా మోసం చేసారని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన 6 గ్యారంటీలకు బడ్జెట్ కి పొంతననేలేదు,రంగారెడ్డి జిల్లాను పూర్తిగా విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం..రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు బుద్ధి చెబుతారనిఅన్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు.కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ గౌడ్ జాతీయ కిసాన్మథ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతల నందకిషోర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి వై.సీధర్ యువ మోర్చా అధ్యక్షులు యదీష్ వడ్డె చంద్రయ్య నరసింహా రెడ్డి దేశీ నాయక్ జజ్జీవన్ రెడ్డి ఉమా కమలమ్మ కుమారి జితేందర్ భాస్కర్ రెడ్డి మైపాల్ రెడ్డి బండి శీను రమేష్ రాకేష్ సిద్దు వంశీ రాహుల్ జనార్ధన్ సల్ల శీను గోపి శ్రీకాంత్ రెడ్డి అనిల్ చారి వెంకటేష్ జగన్ యాదగిరి నాని భరత్ సాయి చింటూ చారి తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకి కట్టుబడి ఉన్నట్లు కనిపిస్తుంది.అన్ని వర్గాల ప్రజలను,సంక్షేమ పథకాలను,వ్యవసాయ రంగాలను దృష్టిలో పెట్టుకోని రూపొందించినట్లు కనిపిస్తుంది.మొత్తంమీద ఇది అంకలగారడి,ఎన్నికల హామీలను అమలు చేస్తున్న బడ్జెట్ అనవచ్చు.కొత్త సంక్షేమ పథకాల ఊసే లేదు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన,ఉద్యోగ హామీ అవకాశాలు,పేదలకు వైద్య రంగానికి బడ్జెట్ కేటాయింపులు లేవు.జనాభా పరంగా ఎక్కువగా ఉన్న బిసి సంక్షేమానికి తక్కువ నిధులను కేటాయించారు.

**(కోలకాని భూమయ్య,సీనియర్ న్యాయవాది)కరీంనగర్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/గంగాధర:**



# దేవాదుల జలాలతో చెరువులు కుంటలు నింపాలి .

బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి .

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట గోదావరి జలాలతో జనగామ జిల్లాలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను నింపాలని, భూగర్భ జలాలు అడుగంటి నందున రైతాంగాన్ని ఆదుకోవాలని,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ మండలంలో సరైన వర్షాలు లేక భూగర్భ జలాలు తగ్గడం ద్వారా పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని రైతాంగం పెట్టుబడులు పెట్టి దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, పంటలకు చీడపీడలు తగిలి, అనేక రూపాల్లో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నటువంటి తరుణంలో నీరు కూడా అందించకపోవడం వల్ల దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు,వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన ప్రాజెక్టుల నుండి నీరు అందించకపోతే ఆ ప్రాజెక్టుల వల్ల ఏమి లాభమని ప్రశ్నించారు, గత ప్రభుత్వం గోదావరి జలాలు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని, ప్రస్తుతం భూగర్భజాలాలు అడుగంటి కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని రైతాంగం కోసం ఒకవైపు కాళేశ్వరం ద్వారా, అరవైపు గోదావరి జలాల పైపులైన్ పంపిణీ ద్వారా ఈ ప్రాంతం చెరువులు కుంటలు నింపాలని వెల్లడించారు, రైతు పక్షపాతాన్ని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తే సరిపోదని, రుణమాఫీ కూడా అందరికీ వర్తించలేదని, రైతుబంధు మర్చిపోవడానికి రుణమాఫీ ముందట వేశారని ఆరోపించారు,ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని గోదావరి జనాలతో చెరువులు నింపడం తోనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. గోదావరి జలాలు తీసుకువచ్చి చెరువులు నింపని లేని పక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ధర్నాలు రాస్తారోకాల ద్వారా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## అమరజీవి కామ్రేడ్ ఏసి రెడ్డి నరసింహారెడ్డి 33వ వర్ధంతి సభ కరపత్ర ఆవిష్కరణ



సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు జనగామ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సిపిఎం జనగామ ప్రాంత ఉద్యమ నిర్మాత అమరజీవి కామ్రేడ్ ఏసీ రెడ్డి నరసింహారెడ్డి గారి 33వ వర్ధంతి సభ కరపత్ర ఆవిష్కరణ జనగామ సిపిఎం పార్టీ ఆఫీసులో గురువారం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ ఈనెల 28 ఆదివారం నెహ్రూ పార్క్ దగ్గర కామాక్షి ఫంక్షన్ హాల్ లో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు.సభకు ముందు ప్రెసిడెంట్ బంగ్లా నుండి చౌరస్తా మీదిగా నెహ్రూ పార్క్ కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ ఉంటుంది.కాబట్టి అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన నాయకుడు ఏసి రెడ్డి నరసింహారెడ్డి అని,భాంచెన్ దొర నీ కాల్మొక్త అనే రోజులు పోవాలని దున్నేవానికి భూమి కావాలని వెట్టి చాకిరి నిర్మూలించాలని సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో పది లక్షల ఎకరాల భూమి పంచడంతోపాటు పోరాటంలో 4,000 మంది యోధులు అమరులైనారు.ఈ పోరాట ఫలితంగా ప్రజలకు స్వేచ్ఛ లభించడమే కాక పేదలకు భూమి దక్కింది.దేశంలో భూసంస్కరణల చట్టం తీసుకురావడానికి నాంది పలికింది అని అన్నారు.ఈ పోరాటంలో జనగామ ఆలేరు ప్రాంతాలలో రజాకార్ల జాగిందార్ల ధరలు భూస్వాములు చేస్తున్న దౌర్జన్యాలను వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్ర భాగాలను నిలబడిన మహా నాయకుడు ఏసి రెడ్డి నరసింహారెడ్డి,ఆయన స్ఫూర్తితో జనగామ జిల్లాల్లో ఇండ్లు ఇండ్ల స్థలాలు భూ సమస్యలపై పోరాటాలు చేసి ప్రజలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇప్పించి ప్రజల పక్షాన నిలబడింది సిపిఎం.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప ఇంక మిగతా గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయడం లేదు.ముఖ్యంగా రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని అన్నారు.ఈనెల 28న జరిగే కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఎసి రెడ్డి గారి 33వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాలియా,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి,సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్,పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి,పల్లెర్ల లలిత,బాల్నే వెంకట మల్లయ్య,కళ్యాణం లింగం తదితరులు పాల్గొ

# తెలంగాణపై మోడీ కక్షపూరిత వైఖరిని ఖండిస్తూ నిరసన



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నేతలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ టౌన్:**

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు అన్యాయం జరిగిందని డీసీసీ జనగామ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం కేంద్ర బడ్జెట్ ని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కు తెలంగాణ అంటే ఇష్టం లేని రీతిలో వ్యవహరిస్తుందని,పునర్విభజన చట్టం ప్రస్తావిస్తూ ఆంధ్రకి ఎక్కువ నిధులు కేటాయించింది కానీ తెలంగాణకు ఏ విషయంలోను నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు.తెలంగాణపై మోడీ కక్షపూరిత వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నాం అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన బడ్జెట్ ని ప్రశంచించాల్సింది పోయి విమర్శించడం సిగ్గు చేటని,వారి దిగజారుడి తనం నిరూపితం అవుతుందన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని అభినందించాలి,అలాగే చెప్పినట్టు అమలు చేస్తున్న హామీలు చూసి కూడా విమర్శించడం సరి కాదన్నారు.ఈ విషయంలో బీజేపీ నాయకులు భేషరత్తుగా క్షమాపణ చెప్పాలి,లేకుంటే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయన్నారు.జనగామ నియోజకవర్గంలోనీ అన్ని మండల కేంద్రాల్లో బీజేపీ వైఖరిని నిరసిస్తూ మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ రాజమౌళి,జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,మండలాధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,బచన్నపెట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,గంగం నరసింహారెడ్డి రామచంద్ర%శీ%,బోట్ల నర్సింగరావు,వంగాల మల్లారెడ్డి,జక్కుల వేణు, జాఫర్ షరీఫ్,బడికే కృష్ణస్వామి,గొలుసుల దుర్గేష్, మచ్చ ప్రవీణ్,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాపన్నపేట్ మరియు టేక్మల్ మండలంలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

మన సాక్షి గొంతుక న్యూస్/ పాపన్నపేట




ఇందులో భాగంగా మీసేవ పనితీరును అక్కడ ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, ఈఎస్డీ నూతనంగా ప్రవేశపెట్టిన %�aు=% కోడ్ పేమెంట్ విధానాన్ని పరిశీలించి ప్రజలందరూ క్యాష్‌లెస్ డిజిటల్ పేమెంట్ చేయాలని సూచించారు. దీనివలన ప్రజలు ఎలాంటి అదనపు రుసుము చెల్లించకుండా ఉపయోగపడుతుందని తెలిపారు.మీసేవ నిర్వాహకులు ఈఎస్డీ ఆదేశాల మేరకు రెవెన్యూ సర్వీసులకు సంబంధించి సరియైన పత్రాలు మాత్రమే జతపరచాలని, లేదంటే నూతనంగా ప్రవేశపెట్టిన %ాజ=(రాజ్‌అఘ్రీ జష్ఠుతీఘ్వవతీ =వఎశీస్త్రఅఠఅశీఅ%) విధానం ద్వారా తిరిగి మీ లాగిన్ లోకి వస్తాయని తెలిపారు. ఇకముందు నేను మరియు సంబంధిత అధికారులు ఏ సమయంలోనైనా ఆకస్మిక తనిఖీలు చేస్తామని, జిల్లాలో ఉన్న అన్ని మీసేవ సెంటర్లు ఈఎస్డీ గైడ్లెన్స్ ప్రకారం నడుచుకుంటూ ప్రజల దగ్గర మీసేవ మరియు ప్రత్యేకంగా ధరణి సర్వీసులకు ఎలాంటి అదనపు రుసుము తీసుకోకుండా నడపాలని హెచ్చరించారు. లేకపోతే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సందీప్, టేక్మల్ మండల ఎమ్మార్వో మరియు టీజీటీఎస్ఎస్ మీసేవ జిల్లా మేనేజర్ శశికాంత్ పాల్గొన్నారు.

**25 ఏళ్ల కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా జనగామ జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో అమరులైన జవాన్లకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి హాజరయ్యారు.జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు జంగా నరసింహారెడ్డి,బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్తదితరులు పాల్గొన్నారు.**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

# రాష్ట్ర బడ్జెట్ లో వరంగల్ కు మొండి చెయ్యి చూపిన రేవంత్ సర్కార్

## నిరసనగా సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ నాయకులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు మొండిచేయి చూపిందని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత్ రెడ్డి ఆరోపించారు.ఈ సందర్భంగా పట్టణ చౌరస్తాలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు బీజేపీ నాయకులు.ఈ సందర్భంగా దశమంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో గాడిద గుడ్డు తో ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి రాష్ట్ర బడ్జెట్ లో వరంగల్ జిల్లాకు గాడిద గుడ్డు చూపించారని ఆరోపించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో పది మంది ఎమ్మెల్యేలను ఇస్తే నేడు బడ్జెట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రాధాన్యత లేకపోవడం చాలా బాధాకరం అని,ఈ బడ్జెట్ కొత్త సీసాలో పాత కల్లు అన్న చందంగా ఉందని,రాష్ట్ర బడ్జెట్ తో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఏలాంటి ప్రయోజనం లబ్ది లేదన్నారు.అందుకు నిరసనగా జనగామ పట్టణంలోని ఆర్టీసీ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందన్నారు.ఈ సమయంలో పోలీసులకు,బీజేపీ నాయకులకు వాగ్వాదం కాగా బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉడుగుల రమేష్,శివరాజ్ యాదవ్,కొంతం శ్రీనివాస్,దేవరాయ ఎల్లయ్య,పెద్దోజు జగదీష్,పిట్టల సత్యం,చింతకింది సంతోష్,మహిపాల్,జేఆర్.వి.ఎన్ రెడ్డి,సోమిడి వెంకట్ రెడ్డి,బానోత్ రాం కోటి నాయక్,దరావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు ప్రాధాన్యత లేని రాష్ట్ర బడ్జెట్

**టిపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్**



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ రాష్ట్ర రేవంత్ సర్కార్ ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు ప్రాధాన్యత లేదని టిపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు చూస్తే విద్యాభివృద్ధిపై ప్రభుత్వం మాటలే తప్ప చేతలు లేవన్నట్టుగా స్పష్టం అవుతుంది.2,91,159 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో 21,292 కోట్లు మాత్రమే విద్యకు కేటాయింపులు చేశారు.గత సంవత్సరం 6.56 శాతం కేటాయించగా ఇప్పుడు 7.31 శాతం కేటాయించారు.విశ్వవిద్యాలయాలకు గత ప్రభుత్వం ఇచ్చిన విధంగానే 500 కోట్లు మాత్రమే కేటాయించడం చూస్తే విద్య పట్ల ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించనున్నదని తేటతెల్లమైంది.విద్యారంగంలో వినూత్న మార్పులు చేస్తామని, ఇంటర్నేషనల్ స్కూల్స్,ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నెలకొల్పుతామని తెలిపారు.కాని అందుకు తగిన విదంగా బడ్జెట్ కేటాయింపులు చేయకుండా గత ప్రభుత్వ బాటలోనే ప్రస్తుత ప్రభుత్వం కొనసాగుతుంది.నిధుల కేటాయింపు పెంచకపోవడంతో విద్యను ప్రైవేటురంగానికి వదిలివేసే కుట్రగా భావించాల్సివస్తోంది.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో వాగ్దానం చేసిన విధంగా బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించినా కనీసం 44.6 వేల కోట్ల నిధులు వచ్చేవి.కాని అందులో సగం కూడా కాకుండా 21.3 వేల కోట్లకే పరిమితమైంది.అరకొర నిధులతో అందరికీ ప్రమాణాలతో కూడిన,నాణ్యమైన విద్య అందని ద్రాక్ష కానున్నది.యువతకు ఉద్యోగావకాశాలు,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు గురించి బడ్జెట్ లో నిధులు కేటాయిస్తే బాగుండేది.